GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 6-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# సీతారాముల కళ్యాణం చూద్దామురారండి

- నేడు అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి
- 11 ఏళ్ల తర్వాత పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి

ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):

దక్షిణ ఆయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాద్రి భక్తాద్రిగా మారింది. మిథిలా స్టేడియంలోని శిల్పకళా కోలితమైన వేదికపై చైత్రశుద్ధ నవమి అయిన నేడు శ్రీ సీతారామనంద్రస్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ముందుగా ప్రధాన ఆలయంలో మూలవరులకు కల్యాణం నిర్వహిస్తారు. అనంతరం సీతారామచంద్రస్వామిని మేళతాళాలు, భక్తజన కోలాటాలు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కళ్యాణ మండపానికి

2లో

## బాబు జగ్జీవన్ రావు యువజన సంఘం అధ్యక్షులుగా దుబ్బ రవి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడులో ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఆయన సేవలను కొనియాడారు.. బాబు జగ్జీవన్ రావు యువజన సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. అధ్యక్షులుగా దుబ్బ రవి, ఉపాధ్యక్షులుగా పందుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా పందుల రవితేజ, కోశాధికారిగా దుబ్బ పురుషోత్తం, కార్యదర్శిగా పందుల నరేష్, లతోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.



# రూ. 6వేల కోసమే దారుణం..!

అప్పుగా తీసుకున్న రూ. 6వేలు తిరిగి ఇవ్వడం లేదని ఓ మహిళను తన ప్రియుడుతో కలిసి హత్యకు పథకం వేసింది మరో మహిళ. ఎలాగైనా ఆమెను హత్య చేసి ఒంటిపై ఉన్న బంగారం, వెండి సొత్తును సొంతం చేసుకుంటే ఇచ్చిన అప్పుకు బదులుగా అధికంగా డబ్బులు వస్తాయని ప్రియుడుతో కలిసి దారుణానికి పాల్పడింది. చివరకు ఇద్దరు నిందితుడు పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. మూడు రోజుల క్రితం పెద్దేముల్ మండల కేంద్ర శివారులో మృతదేహంగా లభించిన మహిళ మర్డర్ మిస్టరీని పోలీసులు చేధించారు.



6లో

# కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

**కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :** మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్ పల్లి నియోజకవర్గం లో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంరం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాల వేసి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని, ఇండో పాక్ యుద్ధంలో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, మేకల మేకల్,



కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టియూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, రేష్మ, సరోజ, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్

**ప్రభుత్వం పెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**బాలానగర్, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :** మాదిగ జాతి ముద్దు బిడ్డ, మాదిగల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన అడుగుజాడల్లో మాదిగలు నడవాల్సిన అవసరం ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. మాదిగల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈనేపథ్యంలోనే ఎస్సి వర్గీకరణను చేపట్టిందని అన్నారు. శనివారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా లో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్, ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి అధికారిక వేడుకలకు విచ్చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజీవ్ యువకిరణం పథకంలో ఎస్సి, ఎస్టి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ



కౌన్సిలర్లు మల్లిగారి లక్ష్మయ్య, బందీగా బాల నర్సింహా, నల్లాల రమేష్, కుక్కల రమేష్, ప్రసన్న కుమార్, జిల్లా ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, గజానంద్ శేఖర్, జల్లా శివ, మాదరి శ్రీనివాస్, రిషి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారాయణ పాఠశాలలో మాతృ పూజోత్సవ వేడుకలు

**భూమికి ఉన్న ఓర్పు అమ్మకు ఉంటుంది**

**మాతృమూర్తిని ఎల్లప్పుడూ గౌరవించాలి**

**నారాయణ విద్యాసంస్థల ఏజీఎం వేణుగోపాల్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :** తల్లికి భూమికి ఉన్నంత ఓర్పు ఉంటుందని పిల్లలు ఎల్లప్పుడూ మాతృమూర్తిని గౌరవించాలని నారాయణ విద్యాసంస్థల ఎజిఎం వేణుగోపాల్ అన్నారు. శనివారం శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్, మాధవరం నగర్ కాలనీలోని నారాయణ పాఠశాల విద్యార్థులు "అమ్మకు వందనం"అనే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి యొక్క మాతృమూర్తులకు పాద పూజ చేసి శాలువాలతో సన్మానం చేసి వివిధ రకాల బహుమతులను ఇచ్చి వారి మాతృమూర్తులను ఆనందోత్సాహాలను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణ విద్యాసంస్థల ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ అమ్మ తన ఆత్మ




శరీరాన్ని పంచి,రక్తాన్ని పాలుగా మార్చి మనకు జన్మనిస్తుంది. మన మౌనాన్ని కూడా అర్థం చేసుకుంటూ, మనకు బాధ కలిగితే విలవిల్లాడుతూ, మన సంతోషంలో తన సంతోషాన్ని వెతుక్కుంటూ, మన కోసం యంత్రాల్లా పని చేసే తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్వేతా, ఆర్ ఐ కృష్ణ, డీన్ ప్రత్యూష, వైస్ ప్రిన్సిపల్స్ కవిత, లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం చూద్దాములారండి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొస్తారు. ఉదయం 10.30 మంచి మధ్యాహ్నం 12.30 వరకు శ్రీ పాంచరాత్ర ఆగమన శాస్త్ర అనుగుణంగా, అత్యంత శాస్త్రీయంగా స్వామివారి కళ్యాణం నిర్వహిస్తారు. ఈ వేడుకను వీక్షించేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు తరలిరావడంతో భద్రాద్రిక్షేత్రం శ్రీరామ నామస్మరణతో మారుమోగుతోంది. విద్యుద్దీపాల వెలుగులో రామాలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్టీసీ 800పైగా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. నవమి కళ్యాణం, మహాపట్టాభిషేకం మహోత్సవాలను దృష్టిలో ఉంచుకొని దేవస్థానం వారు ప్రసాదం కోసం 2 లక్షల లడ్డూలను, 200 క్వింటాళ్ల తలంబ్రాలు సిద్ధం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డాగ్ స్క్వాడ్ , బాంబు స్క్వాడ్ విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.



# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు ప్రణాళికాబద్ధ కృషి చేయాలి

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** పోటీ పరీక్షలలో అభ్యర్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని వాటి సాధన దిశగా పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ఖమ్మం బైపాస్ రోడ్ లోని జలగం వెంగళరావు తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ ను సందర్శించారు. గ్రూప్ డి న్యాయ విభాగం జూనియర్ లెక్చరర్ రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు ఐబిపిఎస్ వంటి వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు ఎటువంటి పుస్తకాలు కావాలి ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారు అడిగిన వాటర్ కూలర్స్ స్టడీ చైర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోటీ పరీక్షలకు సంబంధించి అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ నిర్వాహకులకు సూచించారు. డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు.మనం గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని పదిమందిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి మనమే ముందుకు బాటలు వేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ సందర్శన సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత తదితరులు ఉన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీని ఖమ్మం జిల్లాలో బలోపేతం చేయాలి

**-టీజేఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్రావు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లాలో బలోపేతం చేయాలని టీజేఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్రావు అన్నారు.టీజేఎస్ ముఖ్య నాయకుల సమావేశం గోపగాని శంకర్రావు నివాసములో నిర్వహించారు. ఈ సమావేశం లొ పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన దక్షిణ భారత్ భవిష్యత్తు అనే అంశం మీద ఈనెల 7 న ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో తలపెట్టిన సెమినార్ ను ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తీర్మానించారు.పార్టీ నిర్మాణం మిగిలిన మండల కమిటీ లను పూర్తి చేసి ఈ నెల 14 న జిల్లా కమిటీని సమాజం నిర్వహించాలని కరారు చేశారు.వైరా పట్టణానికి చెందిన షేక్ అక్బర్ తెలంగాణ జన సమితి పార్టీలో గోపగాని శంకర్రావు ఆధ్వర్యంలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు రాజేందర్ నాయక్ టౌన్ అధ్యక్షులు బెల్లంకొండ నాగేశ్వరావు టౌన్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు బానోత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన ప్రజల హక్కుల నాయకుడికి ఘన నివాళులు? మాచెర్ల అర్జున్

**హైదరాబాద్,ఏప్రిల్ 05(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి 117వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఏ. సుదర్శన్ , యూత్ అధ్యక్షులు గౌటె గణేష్,తెలంగాణ రజ రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహులు, టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కెనపల్లి గణేష్, వెస్ట్ జోన్ మీడియా సెక్రటరీ కరంముంగి శరణప్ప, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మాచెర్ల అర్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకటేష్,జిల్లా సీనియర్ నాయకులు కొత్త సంపత్ ,జిల్లా వర్కింగ్ సెక్రటరీ సి.బాలకృష్ణ, మెదక్ జిల్లా అధ్యక్షులు కర్రొల్ల కుమార్,దండు నిరంజన్,నీలాల మహేష్,బైండ్ల రాకేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మాచెర్ల అర్జున్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు ,అణగారిన ప్రజల హక్కుల నాయకుడిగా పేరు తెచ్చుకున్న అపరమేధావి జగ్జీవన్ రామ్.ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ జి హెచ్ ఎం సి డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా స్వాతి బాధ్యతల స్వీకరణ

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ సర్కిల్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్వాతి ని శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు తొలకంటి ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వాతికి శుభాకాంక్షలు తెలియజేసి, ఆమె తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో రాజేంద్రనగర్ సర్కిల్ అభివృద్ధికి ఆమె కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు విజయ్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# "విజయవంతంగా కొనసాగిన సేవా భారతి (కిషోరి వికాస్ యోజన) ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ క్లాస్"

- చదువుతో పాటు, మన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేయాలి.
- చంద్రశేఖర్ వారి లక్ష్యాలను సాధించడానికి సరైన మార్గనిర్దేశన ఇవ్వడం ఎంతో అవసరం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జయప్రద దేవి



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ) :** రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ సేవా భారతి (కిషోరి వికాస్ యోజన) ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పద్మశాలి పురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్ క్లాస్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ అకౌంట్ మేనేజర్, ప్రభుత్వ ఉద్యోగి మరియు అనుభవజ్ఞుడైన చంద్రశేఖర్ ముఖ్యంగా తరగతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు. చంద్రశేఖర్ విద్యార్థులకు వివిధ రకాల కెరీర్ అవకాశాలు, చదువు ప్రాముఖ్యత, ప్రభుత్వ ఉద్యోగాలు, నైపుణ్యాల అభివృద్ధి మరియు ప్రేరణాత్మక ప్రసంగం అందించారు. చంద్రశేఖర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఈ తరగతుల ద్వారా విద్యార్థులకు వివిధ కెరీర్ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలు మరియు నైపుణ్యాల ప్రాముఖ్యత గురించి అవగాహన ఇవ్వడం చాలా ముఖ్యం. మనం చదువుతో పాటు, మన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేయాలి. ఇది మన విజయానికి కీలకమైన అంశం" అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జయప్రద దేవి మాట్లాడుతూ, "విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రాధాన్యతను వివరించడమే కాక, వారి లక్ష్యాలను సాధించడానికి సరైన మార్గనిర్దేశన ఇవ్వడం ఎంతో అవసరం. ఈ తరగతులు వారి జీవితాలను మార్చడానికి సహాయపడతాయని నాకు నమ్మకం ఉంది" అన్నారు. కిషోరి వికాస్ యోజన ముఖ్య కార్యదర్శి మధుకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఈ తరగతులు విద్యార్థుల్ని ప్రేరేపించడానికి, వారి కెరీర్‌లో సరైన దారిని చూపించడానికి ఎంతో విలువైనవిగా ఉంటాయి" అని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మానవ సేవే మాధవ సేవా చైర్మెన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, "ఈ తరగతులు యువతకు సరైన మార్గదర్శనాన్ని అందించడం, వారు తమ లక్ష్యాలను సాధించడంలో ముందడుగు వేయడానికి సహాయపడతాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి సమన్వయకర్త ఐ. లక్ష్మి, మానవ సేవే మాధవ సేవా డివిజనల్ డైరెక్టర్లు కొంపల్లి జగదీష్ నేత, హేమలత, స్వప్న మరియు ఇతర స్థానిక నిర్వాహకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రులలకు కృతజ్ఞతలు తెలిపిన జర్పుల దశరథ్ నాయక్





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి లకు మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్పుల దశరథ్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 3న కడ్తాల్ మండలంలోని ముద్విన్, చరికొండ గ్రామపంచాయతీలలో పర్యటించి బోయిన్ గుట్ట తండాలో నిర్వహించిన సభను విజయవంతం చేసిన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తో పాటు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డిని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శనివారం వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి రావడంతో కడ్తాల్ బిఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని, త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చాటుతామని తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ను వారు అభినందించారు. సభను విజయవంతంగా నడిపించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులను కలిసిన వారిలో దశరథ్ నాయక్ తో పాటు మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషనర్ రాంపాల్ నాయక్, మాజీ సర్పంచ్ లాల్కోట నర్సింహ గౌడ్, నాయకులు అంజి నాయక్, ఈశ్వర్ నాయక్, శ్రీను నాయక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి : రాజ్ కుమార్ రెడ్డి

- బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ కు నివాళులర్పించిన రాజ్ కుమార్ రెడ్డి

**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** భారత మాజీ ఉప ప్రధానమంత్రి దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్బీనగర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు చూపిన మార్గంలో యువత పయనించి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. నివాళులు అర్పించిన వారిలో ఆదిరాల రమేష్, మహేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.



# భీమారం మండల కేంద్రంలోబాబు. జగ్జీవన్ రామ్ గారి 118వ. జయంతి వేడుకలు...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** స్వాతంత్రం సమరయోధులు %బాజ గు% వెనుకబడిన వర్గాల కోసం ఎంతో కృషీ చేసిన మహానుభాలు భారతదేశ తొలితరం దళిత ఉప ప్రధానిమంత్రి వర్యులు ఈ భారత వాని లో దళిత మేధావులు ఈ దేశం కోరకు అట్ట అడుగు వర్గాల కోసం ఎన్నో త్యాగాలు చేసి చరిత్ర సృష్టించారు అందులో పూజ్యులు బాబు జగ్జీవన్ రామ్ గారు. కార్మిక శాఖ రైల్వే శాఖ ఎన్నో కేంద్ర మంత్రి పదవులు చేపట్టి దేశాన్ని అభివృద్ధి దిశకు తిసికెల్లిన మహా మేథావిఅని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం బంగారు దీపక్ అన్నారు. ఏప్రిల్ 5న 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్ మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ మాజీ జెడ్పిసి కుందారపు జలంధర్ భీమరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్ భీమరం మాజీ సర్పంచ్లు ఉత్కం శంకర్ గౌడ్. చెక్కపల్లి అరుణ %ద%రఘు భీమరం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చిలువేరి వెంకటేష్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కురి నరేష్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. చెక్కపల్లి సంజు. భూమ్మీద ప్రశాంత్. మాదిగ సంఘం అధ్యక్షులు. నల్ల గణేష్. చిలివేరి రెడ్డి. సుధీర్. శేఖర్ రాజేందర్. మరి అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# నవాబ్ పేటలో స్పెషల్ డ్రైవ్..!

- నెంబర్ ప్లేట్ లేని 17 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసిన పోలీసులు...!
- నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు...!
- ఎస్సై కే. అరుణ్ కుమార్...!



**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** నెంబర్లు ప్లేట్లు లేకుండా రోడ్లపైకి వచ్చిన వాహనాలకు నవాబ్ పేట్ పోలీసులు ఝలక్ ఇచ్చారు. శనివారం నవాబ్ పేట్ ఎస్సై అరుణ్ కుమార్ సిబ్బందితో కలిసి వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఆర్యతల ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీల స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్లు లేని 17 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ వికారాబాధ్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు నెంబర్ ప్లేట్స్ లేని వాహనాల స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. వాహన దారులు నెంబర్ ప్లేటు లేకుండా రోడ్ల పై వాహనాలు నడిపితే ఎవరిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. వాహన తనిఖీల్లో 17 వాహనాలను సీజ్ చేసి మోటార్ వెహికిల్స్ చట్టం ప్రకారం జరిమానాలు విధించామని అదేవిధంగా వాహనాల యజమాను దారుల చేత పట్టుబడిన వాహనాలకు కొత్త నెంబర్ ప్లేట్లను బిగించేలా చర్యలు తీసుకుని తిరిగి వాహనాలను అప్పగించామని తెలియజేశారు. మైనర్లు డ్రైవ్ చేసినా, లైసెన్సు లేకుండా రోడ్ల పైకి వాహనాలు వచ్చినా అక్కడికక్కడే పట్టుకుని సీజ్ చేసి వాహన యజమాని పై కేసు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో ఏఎస్సై యాదగిరి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్..

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...!
- నవాబ్ పేటలో బాబు జగ్జీవన్ రామ్ కి ఘనంగా నివాళులు ...!



**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** సామాజిక సమానత్వం కోసం, వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే కాలే యాదయ్య కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నవాబ్ పేట్ మండల కేంద్రంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల ఆశయ సాధనకు సాధనకు కృషి చేద్దాం

- మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మహనీయుల ఆశయ సాధనకు మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దామని కల్వకుర్తి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పర్వపాకుల శేఖర్, జేఏసీ నాయకులు సదానందం గౌడ్, మేకల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య మాధగోని లక్ష్మమ్మ అంత్యక్రియలు

- ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత కుమాతృవియోగం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ మాధగోని మారయ్య గౌడ్, మునుగోడు నమస్తే తెలంగాణ రిపోర్టర్ మాధవన్ బిక్షం గౌడ్ లకు మాతృవియోగం..మాధగోని లక్ష్మమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందింది..స్వగ్రామం రతిపల్లి గ్రామములో అంత్యక్రియలు నిర్వహించారు. ఆ విషయం తెలుసుకున్న వివిధ రాజకీయ పార్టీల,ప్రజా సంఘాల నేతలు,విద్యాసంస్థలు,జర్నలిస్టులు మాదగోని లక్ష్మమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.. అంత్యక్రియల్లో పాల్గొన్నారు..



## దేవేంద్రమ్మ కు నివాళులర్పించిన

- ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గంట్ల బుగ్గారెడ్డి తల్లి గంట్ల దేవేంద్రమ్మ వయసు 75 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు వారి పార్థిహ దేనికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , మాజీ మార్కెట్ చైర్మన్ కాట%శీ% వెంకటేశం మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ బత్తుల దయాకర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి తెలుసూరి సైదులు పొట్టపల్లి రవి ఏర్పుల నరసింహ సాగర్ల నాగరాజు మునుకుంట్ల బిక్షం నాగం పెల్లి కిషోర్కు కురు యాదయ్య గంటల పుల్లారెడ్డి ఏర్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డే నరకం

- పరిశ్రమ భారీ వాహనాలతో మరింత బాధ
- తరచూ ప్రమాదాలు, ఇబ్బందికరంగా ప్రయాణం
- చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల డిమాండ్

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని కానుకుంట రహదారిపై పరిశ్రమల వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ మార్గంలో ఉన్న బ్రహ్మ అగ్రో టెక్ ( భారతి గ్రూప్ ) పరిశ్రమ తనకు చెందిన భారీ వాహనాలు, డీసీఎం లారీలను రహదారికి ఆనుకుని పార్క్ చేయడం వల్ల స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యం తలెత్తుతోంది. ఇప్పటికే రహదారి పనులు పూర్తి కాకపోవడం, రహదారి వెడల్పు కేవలం 12 ఫీట్లకే పరిమితం కావడం, పైగా గుంతలు గుంతలుగా మారిపోవడం వల్ల ప్రయాణికులు నిత్యం కష్టాల్లో పడుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో పరిశ్రమ వాహనాల పార్కింగ్ మరింత ఇబ్బందిగా మారింది. వాహనదారులు, బస్సు ప్రయాణికులు, పాదచారులు ఇరుకైన మార్గాల్లో భయంతో ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. వాహనాలు ఒకదానికొకటి అడ్డంగా నిలబడటం, మలుపుల్లో స్పేస్ లేకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు. పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ప్రజల రక్షణ, సౌలభ్యం పట్ల కనీసంగా దృష్టి పెట్టడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రహదారి పరిమితులు, ట్రాఫిక్ నియమాలను గౌరవించకపోవడం వల్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సంబంధిత ట్రాఫిక్ అధికారులు, పోలీసులు తక్షణమే స్పందించి పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రహదారి పక్కన పార్కింగ్‌కు కఠిన నిబంధనలు అమలు చేసి, ప్రజల సౌకర్యాన్ని కాపాడాలని స్పష్టంగా కోరుతున్నారు. సోమొల్ల యాదగిరీ కనుకుంట గ్రామస్తుడు గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రం నుండి కానుకుంట చివరి వరకు గత రెండేళ్ల క్రితం మొదలుపెట్టిన రోడ్డు పనులు సగంలోనే నిలిచిపోయాయి. తద్వారా ఈ మార్గంలో ప్రయాణించే





ప్రయాణికులం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. అంతేకాక ఈ రహదారి మార్గాన ఉన్న బ్రహ్మ అగ్రో టెక్ ( భారతి గ్రూప్ ) పరిశ్రమ అతి భారీ లారీలు డీసీఎం లు పదుల సంఖ్యలో రోడ్డుకు అనుకొని గత కొన్ని రోజులుగా పార్కింగ్ చేస్తున్నారు. తద్వారా మరింత ఇబ్బందులకు గురవుతున్నాం. తరచూ ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. అధికారులు పోలీసులు స్పందించి పార్కింగ్ నిర్వహిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని అలాగే రోడ్డు పనులను ప్రారంభించాలని మా కనుకుంట గ్రామ ప్రజల తరఫున కోరుతున్నాను.

# ప్రభుత్వం మారినా...! పాలకులు మారినా.....!!

- నిధుల దుర్వినియోగం పై చర్యలు ఏవి...?
- అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - టి.జీవన్ రెడ్డి - బాదినేని రాజేందర్ లే బాధ్యత వహించాలి !

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** లోకాయుక్త తీర్పుకు నాలుగు నెలలు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులకు నెల రోజులా...? అయినా క్రిమినల్ కేసుల నమోదులో చర్యలు శూన్యం "ఎంపిఓ" నే ప్రభుత్వాన్ని - న్యాయస్థానాలను మించిన "సుప్రీం"మీరెందుకు స్పందించడం లేదని సూటిగా ప్రశ్నించిన "చుక్క గంగారెడ్డి" బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన కోటికి పైగా నిధుల దుర్వినియోగం విషయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, బుగ్గారం మాజీ జడ్పీటిసి బాదినేని రాజేందర్ లే పూర్తి బాధ్యత తీసుకొని దోషులందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి మొత్తం ప్రజా ధనాన్ని రికవరీ చేయించాలని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి కోరారు. శనివారం ఆయన బుగ్గారం గ్రామస్తులతో, విడిసి బృందంతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ లోకాయుక్త న్యాయస్థానం నుండి తీర్పు వెలువడి నాలుగు నెలలు, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి నెల రోజులు గడుస్తున్నా క్రిమినల్ కేసులు నమోదు చేయించడంలో పంచాయతీ అధికారులు విఫలం అయ్యారని ఆయన ఆరోపించారు. ఇందుకు భారీ అవినీతితో పాటు, రాజకీయ ఒత్తిల్లే కారణమని ఆయన పలు అనుమానాలను వ్యక్తం చేశారు. న్యాయస్థానాలను, అధికార పార్టీని, ప్రభుత్వ యంత్రాంగాన్ని మించిన "సుప్రీం" గా బుగ్గారం మండల పంచాయతీ అధికారి "అఫ్జల్ మియా" వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ఒక ఎంపిఓ ఇంతటి దారుణానికి పాల్పడితే ఇక ప్రభుత్వం గానీ, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, జడ్పీటిసి బాదినేని రాజేందర్ లు మౌనం పాటించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దీనికి కారకులు ఎవరో మీరే అర్థం చేసుకోవాలని చుక్క గంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ భారీ నిధుల దుర్వినియోగం పై ప్రాణాలకు తెగించి, ఎన్నెన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఐదున్నర సంవత్సరాలుగా ధర్మంగా, న్యాయంగా, చట్ట బద్ధంగా, నీతి - నిజాయితీతో పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల మీద కేసులు వేసి లోకాయుక్త న్యాయస్థానంలో గెలుపొంది క్రిమినల్ కేసుల నమోదు కు నాలుగు నెలల క్రితమే తీర్పులు తీసుకొస్తే ప్రస్తుత మీ ప్రభుత్వ హయాంలో పంచాయతీ అధికారులు దాన్ని బేఖాతర్ చేసి అమలు చేయకుండా వ్యవహరించడం ఈ ప్రభుత్వానికి సిగ్గు - చేటు కాదా అని ఆయన ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించి ఉత్తర్వులు జారీ చేస్తే ఏకంగా ఇక జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు కూడా అమలు కాకపోవడంలో ఆంతర్యం ఏమిటో...? ఈ ముగ్గురు సీనియర్ నాయకులే ఆలోచించి మా గ్రామ ప్రజలకు సరైన సమాధానం చెప్పి తగు న్యాయం చేయాలని చుక్క గంగారెడ్డి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలోనే ఈ భారీ నిధుల దుర్వినియోగం జరిగిందన్నారు. ఇంత తీవ్రమైన పోరాటం నేటికీ కొనసాగుతున్నా మీరు ఎందుకు స్పందించడం లేదని చుక్క గంగారెడ్డి అనుమానాలను వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రభుత్వం మీది, పాలన మీది, అధికారం మీది, రాజ్యమంతా










మీదే.... అయినా న్యాయస్థానాల తీర్పులు, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు కూడా అమలు కావడం లేదంటే.... ఇక మీ పాలన, మీ రాజకీయ పరిపాలనా ఏమౌతున్నట్లూ..., ఎవరి పాలు అవుతున్నట్లూ.... అని ఆయన సందేహాలను వ్యక్తం చేశారు. ఇంత జరిగినా ఇంకా కూడా మీరు స్పందించక పోవడంలో అస్సలు ఆంతర్యం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, తాజా మాజీ ఎమ్మెల్సీ అయిన టి.జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బుగ్గారం మాజీ జడ్పీటిసి బాదినేని రాజేందర్ ల పైననే ప్రజలు, మేము ఆధార పడాల్సి వస్తుందని అన్నారు. వాటికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని చుక్క గంగారెడ్డి సూచించారు. ఇకనైనా మీ ముగ్గురు సీనియర్ నాయకులు స్పందించి వెంటనే లోకాయుక్త న్యాయస్థానం తీర్పును, సమాచార కమీషన్ తీర్పులను, జిల్లా కలెక్టర్ ఆదేశాల ఉత్తర్వులను అమలు పరచి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ సర్పంచ్ మూల సుమలత, అందుకు సహకరించిన పాలక వర్గం, బాధ్యులైన అధికారులు అందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని ఆయన మరొక్క సారి విజ్ఞప్తి చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి రాజేందర్, విడిసి కోర్ కమిటీ కోచైర్మన్ పెద్దనవేని రాగన్న, మాజీ ఉప సర్పంచ్ నగునూరి పెద్ద రామ గౌడ్, పెద్దనవేణి మల్లేష్, మాజీ వార్డ్ సభ్యులు గంజి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 6వేల కోసమే దారుణం..!

- తీసుకున్న అప్పు ఇవ్వలేదని కక్ష్య..!
- చంపేసి ఒంటిపై సొత్తు లాక్కునేందుకు ప్లాన్..!
- ప్రియుడుతో కలిసి హత్యకు పథకం వేసిన మహిళ..!
- మహిళ మర్డర్ మిస్టరీని ఛేధించిన పోలీసులు...!
- కేసు వివరాలను వెల్లడించిన జిల్లా నారాయణ రెడ్డి..!
- ఇద్దరు నిందితులను రిమాండుకు తరలింపు..!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** శనివారం తాండూరు డీఎస్పీ కార్యాలయంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేష్, ఎస్ఐలు శ్రీధర్ రెడ్డి, గిరిలతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట్ మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన ఈర్లపల్లి యశోధ(35) పరిగి పట్టణంలో కూలీ పనులు చేస్తుండేంది. ఆమెకు పరిగి మండలం రాంరెడ్డిపల్లికి చెందిన పల్యా అనితతో పరిచయం ఉంది. అనితకు దోమ మండలం బోలా గోపాల్ అనే వ్యక్తితో వి వాహేతర సంబంధం ఉంది. అయితే అనిత వద్ద యశోధ కొంతకాలం క్రితం రూ. 6వేలు అప్పుగా తీసుకుంది. అనిత ఎప్పుడు అడిగినా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని కక్ష పెంచుకుంది.



**హత్యకు పథకం..!**

ఎలాగైనా యశోధను హత్య చేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారం, వెండి ఆభరణాలను దక్కించుకునేందుకు పథకం వేసింది. యశోధను హత్య చే ఎందుకు ప్రియుడు గోపాల్ సాయం కోరింది. ఇందుకు అనిత తనతో ఉంటేనే హత్యకు సాయం చేస్తానని గోపాల్ తెలిపాడు. ఈ క్రమంలో ఈనెల 1వ తేదిన గోపాల్ యశోధకు ఫోన్ చేసి అనితకు ఇవ్వాల్సిన డబ్బులు విషయం గురించి మాట్లాడుదామని.. పరిగి బస్టాండ్ వద్దకు రప్పించాడు. అక్కడి నుంచి గోపాల్, అనిత, యశోధలు బైకుపై వికారాబాద్ వైపు వచ్చారు. మార్గ మధ్యలో మద్యం సేవించారు. యశోధకు మత్తు ఎక్కిన తరువాత అదే బైకుపై పెద్దేముల్ మండలం వైపు వచ్చారు. మార్గ మధ్యలో ధారూర్ వద్ద పెట్రోల్ బంకులో ఓ బాటిల్లో పెట్రోల్ వెంట తీసుకవచ్చారు. పెద్దేముల్ మండలం కోట్ పల్లి మార్గంలోని నిర్మానుష్య ప్రదేశానికి తీసువచ్చి యశోధను ఆమె చీరతో గొంతు నులిమి హత్య చేశారు. చనిపోయిందని నిర్ధారించుకున్న తరువాత ముఖం, ఛాతిపై పెట్రోల్ పోసి నిప్పటించారు. అంతకుముందు యశోధ మెడలో బంగారు నల్లపూసలు, బంగారు ముక్కు పుడకలు, వెండి కాళ్ల కడియాలు, సెల్ ఫోన్ తీసుకున్నారు. అనంతరం ఆక్కడి నుంచి బైకు పై పరారయ్యారు.

**దొరికిపోయారు ఇలా..!**

మరుసటి రోజు యశోధ మృతదేహాన్ని పోలీసులు సామాజిక మాధ్యామాలలో వైరల్ చేయగా మృతురాలి కుమారుడు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. వారి ద్వారా అనుమానం ఉన్న నిందితులపై నిఘా ఉంచారు. శనివారం నిందితులు గోపాల్, అనితలు మృతురాలి నుంచి తీసుకున్న బంగారు ఆభరణాలను హైదరాబాద్లో విక్రయించేందుకు వెళుతుండగా అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా చేసిన నేరాన్ని అంగీకరించినట్లు ఎస్పీ నారాయణ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు వారి వద్ద నుంచి బంగారు నల్లపూసలు, బంగారు ముక్కు పుడకలు, వెండి కాళ్ల కడియాలు, సెల్ ఫోన్, బైకులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు వివరించారు. ఈ కేసులో ఛేధనలో ప్రతిభ కనబరిచిన రూరల్ సీఐ నగేష్, పెద్దేముల్ ఎస్ఐఐ శ్రీధర్ రెడ్డి, యాలాల ఎస్ఐ గిరి, ఏఎస్ఐ బక్కన్న, హెడ్ కానిస్టేబుల్ రమేష్, క్రైం వింగ్ స్టాఫ్ దస్తప్ప, ప్రతాప్ సింగ్, నర్సింహా, మున్నయ్య, జయంత్, మాసయ్య, రఫీక్, అశోక్ లను ఎస్పీ నారాయణ రెడ్డి అభినందించారు.

# బోల్తా పడ్డ యూరియా లారీ

- డ్రైవర్ కు తీవ్ర గాయాలు.

**కేశంపేట,( క్రైమ్ మిర్రర్):** యూరియా లారీ బోల్తా పడి లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని అల్వాల గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం షాద్ నగర్ నుంచి కొత్తపేట వైపు వస్తున్న యూరియా లారీ అల్వాల సమీపం తులవాని గడ్డ మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి 108 వాహనంలో షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. లారీ డ్రైవర్ ది హైదరాబాద్ లోని బోరబండ ప్రాంతానికి చెందిన షేక్ అయూబ్ గా గుర్తించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ మలుపు వద్ద పలుమార్లు వాహనాలు ప్రమాదాలకు గురవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని మలుపు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.





## మనువాదానికి వ్యతిరేకంగా “ రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం

- గ్రామ గ్రామాన సభలు, సమావేశాలను జయప్రదం చేయండి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు

**భువనగిరి, ఏప్రిల్ 05(క్రైమ్ మిర్రర్:** ఈనెల 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నుండి 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు మనువాదానికి వ్యతిరేకంగా “రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామనే “ నినాదం గ్రామ గ్రామాన సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు, సదస్సుల ద్వారా ప్రచారాలను నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ పది సంవత్సరాల కాలంలో రాజ్యాంగం, రాజ్యాంగంలో ఉన్న పౌరుల హక్కులను, మత స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని , లౌకిక తత్వాన్ని, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసి చట్టంలో ఉన్న ముఖ్యమైన వాటిని ఎత్తివేసి మనువాదాన్ని, సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకురావాలనే నీచమైన ఆలోచనలను బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. ఎంతో చరిత్రగల్ల భారతదేశం భిన్నమతాలకు, భిన్నసంస్కృతులకు నిలయంగా ఉన్నదని ఆనాడు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహానుభావులు కులవివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా అందరూ సమాన హక్కులను పొందాలని, అందరికీ రాజకీయ, ఆర్థిక, సామాజిక సమానత్వం రావాలని అనేక ఉద్యమాలు చేశారని, చట్టాలు కూడా తీసుకొచ్చారని, రాజ్యాంగాన్ని రూపొందించారని అలాంటి మహానుభావుల స్ఫూర్తిని వారు తీసుకొచ్చిన చట్టాలను మతోన్మాద మనువాద బిజెపి మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలపైన, వారు తిని తిండిపైన, సంస్కృతి పైన, కల్చరల్ పైన దాడులు నిర్వహిస్తుందని ఆవేదన వెలిబుఇచ్చారు ఈ విధానాలను గ్రామీణ స్థాయి ప్రజలదాకా తీసుకపోయి వాటిని ఎండగట్టి భారత రాజ్యాంగ స్ఫూర్తిని కిందిదాకా తెలియజేయడానికి మహానుభావుల యొక్క జయంతీల సందర్భంగా వాడవాడనా ఉత్సవాలు నిర్వహించాలని నర్సింహ కోరారు. అనంతరం సిపిఎం భువనగిరి మండల పూర్వపు కార్యదర్శి, ఐలు యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి, అనాజిపురం గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ బొల్లెపల్లి కుమార్ భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి లీల, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి, మధ్యపురం బాల్ నర్సింహ, కళ్లెం లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాలలో భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా చిట్యాల మహనీయుల సెంటర్లో లో విగ్రహల పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు ఈ కార్యక్రమంలో ,పోకల దేవదాస్ మహనీయుల విగ్రహాల ఫౌండర్, నిర్మాణ చైర్మన్ ఆధ్వర్యంలో చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్ రెడ్డి జడల చిన్న మల్లయ్య,వనమా వెంకటేశ్వర్లు ,బోడ స్వామి , ఎద్దులపురి కృష్ణ,పోకల అశోక్, పోకల యేసురత్నం,దేశపాక రాజేష్, గంగారం గణేష్, జిట్టా బిక్షం, గంటపాక స్వామి, జిట్ట రవి, కారింగు మహేష్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెమిడాల లింగస్వామి,జంపాలా వెంకన్న,రేముడాల మధు, గంగాపురం లింగస్వామి,చిత్రగట్టి నవీన్, బొబ్బలి రామ్ రెడ్డి, నూనె శ్రీకాంత్, గాలి యాదగిరి, దాసరి వెంకన్న, తీగల కిరణ్, మంచాల గణేష్, గండమల్ల రాములు, దామనూరి సైదులు, చొల్లేటి శ్రీకాంత్, దాసరి బిక్షం, బొడ్డు బాబురావు, సిలువేరు శేఖర్, రుద్రారపు లింగస్వామి, ఎల్ల మల్లేష్, రావుల భాస్కర్ రెడ్డి,ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత – ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు

**ఎస్సై మహేంద్రనాథ్**

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని యడవల్లి,వెంకెపల్లి గ్రామాల సమీపంలో లోని పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు (03) ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని ఆరుగురిపై కేసు నమోదు చేశామని నూతనకల్ ఎస్సై మహేంద్రనాథ్ తెలిపారు. శుక్రవారం రాత్రి సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న వెంకేపల్లికి చెందిన మర్రి శ్రావణ్,తొణుకునూరి సైదులు,ఎడవెల్లి గ్రామానికి చెందిన భయ్య వీరయ్య సోమయ్య మహేష్ ఉమేష్ లపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఇసుక అవసరమైన వారు మన ఇసుక వాహనం పోర్టల్ ద్వారా నమోదు చేసుకొని అనుమతి పొంది బిక్కుమల్ల గ్రామం నుండి ఇసుకను తీసుకోవాలని తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# కుల వివక్షతను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...!**

**వికారాబాద్ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ కు స్పీకర్ నివాళులు..!**



**క్రైమ్ మిర్రర్ /వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం వికారాబాద్ పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టి దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారు అన్నారు. స్వాతంత్ర్య సమరంలో సైతం పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు ఆయన సొంతం అన్నారు. 1936 నుంచి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు అన్నారు.అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్ధాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని ఆయన అన్నారు. పదవులకు వన్నె తెచ్చిన నాయకులు జగజ్జీవన్ రామ్ భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారు. 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న ఆయన నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడం తో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపన లో కీలక పాత్ర వహించారని తెలిపారు.1974లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యాల కొరత కు పరిష్కారం చూపారని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ కుల మతాలకు అతీతంగా, అన్ని వర్గాలను కలుపుకొని సమాజంలో ముందుకెళ్లాలన్నారు. అందరూ ఆయన బాటలో నడుస్తూ సాంఘిక అసమానతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, జయంతి ఉత్సవాల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్ది అంజి, జిల్లా అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నిర్వహిస్తున్న దరఖాస్తుల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన

**మింగుడు పడని కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారాలు**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్**



**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 05(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని లచ్చమ్మ గూడెం, వాచ్య తండ,పల్లగట్టు తండాలలో ఆయా గ్రామాల భూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో దరఖాస్తుల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి తీసుకున్నటువంటి దరఖాస్తుల సేకరణ కార్యక్రమానికి ప్రజల వైపు నుండి అనూహ్య స్పందన వచ్చి కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తుండడంతో దాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నేతలు కొందరు భారతీయ జనతా పార్టీ మీద నిరాధారమైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అసత్య ఆరోపణలకు భారతీయ జనతా పార్టీ వెనుకడుగు వేయబోదని దరఖాస్తుల సేకరణ కార్యక్రమం కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు జక్కలి ఈశ్వర్ యాదవ్,వాంకుడోత్ హాథిరాం నాయక్,కేలోత్ సంపత్ నాయక్,సాగర్ల లింగయ్య,జక్కర్తి బిక్షం,ఆత్కూరి రాములు,భాస్కర్ నాయక్,సురపల్లి శివాజీ,సంతోష్ నాయక్,చిన్న నాయక్,రాజ్ కుమార్ నాయక్, తరునోజు నవీన్ చారి పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ నివాళులు అర్పించిన

**చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఈరోజు చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్వతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని జీవితాంతం భారత ప్రజల కోసం కృషిచేసిన మహనీయుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ కు భారత రత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, కార్యదర్శి కంచర్ల గౌతంరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, సింగిల్ విండో డైరెక్టర్ ఏదుళ్ళ అజిత్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, వివిధ పార్టీల నాయకులు ఏర్పుల నరసింహా, గుప్త లవ కుమార్, కురు యాదయ్య, ఏర్పుల రాజేష్, మాచర్ల యాదగిరి, మోర స్వామి, చిరుమర్తి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా**



**భువనగిరి,ఏప్రిల్ 05(క్రైమ్ మిర్రర్):** సకల గుణ సంపన్నుడు.. సామాజిక విప్లవకారుడు.. అంతరాల వ్యవస్థ మీద ధిక్కారస్వరమెత్తిన ధీరుడు.. సాంఘిక దురాచారాల మీద యుద్ధం ప్రకటించిన యోధుడు.. స్వేచ్ఛ స్వాతంత్రం కోసం సమరం సాగించిన వీరుడు.. అణగారిన హక్కుల గొంతుకై దశ దిశలా వినిపించిన వీరుడు.. అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్ మని వారి ఆశయ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బాబు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం భోజ్ పూర్ జిల్లా చంద్వా గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక న్యాయం కోసం పోరాడి వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు అని అన్నారు. 1922 లో ఆరా పట్టణంలోని స్కూల్లో చదువుతున్నప్పుడు కుండలో నీరు తాగడానికి వెళ్తే ఆధిపత్య కులాల విద్యార్థులు అడ్డుకుని దళితులకు పాఠశాలలో ప్రత్యేక మంచినీటి కుండలు ఏర్పాటు చేయడానికి సహించలేక కుండలన్నింటినీ పగలగొట్టి నిరసన తెలియజేశారని అన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్రం సాధించాలని సామాజిక సమానత్వం నిర్మించాలని ఆయన విద్యార్థి దశలోనే భావించారని 1934 సంవత్సరంలో భారతీయ రవిదాస్ మహాసభ 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్, వ్యవసాయ కార్మిక మహాసభలను స్థాపించి పోరాటాన్ని కొనసాగించారు. సమతావాది, మానవతావాది, సుపరిపాలనాధ్యక్షులు స్వతంత్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. నాడు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం , వివక్షతను నిర్మూలించడంలో ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం "సమతా దివస్" గా పరిగణించడం జరిగిందన్నారు. వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య, రైల్వేశాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా బాబు జగజ్జీవన్ రామ్ సేవలు అనిర్వచనీయం అన్నారు. పట్టుదల, ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం డా. బాబు జగ్జీవన్ రామ్. విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయం. అనేక ఉన్నత స్థాయి పదవులను అధిరోహించి ఉజ్వల తారగా ఎదిగిన మహనీయుడు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేని నాటిస్ఫూర్తిని మనము కొనసాగిస్తూ నేడు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని వారు తెలియజేసినారు.

# దళితుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఘనంగా నిర్వహించి ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి లక్ష్మరాజం. డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, బొమ్మన స్వామి లు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనంలో అంటరానితనాన్ని కుల వివక్షతను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నాడని అన్నారు. ఈ దేశానికి మొట్టమొదటి దళిత ఉప ప్రధానిగా, కార్మిక శాఖ మంత్రిగా, రక్షణ మంత్రిగా విశేషమైన సేవలు అందించారు. బీహార్లోని అరాలోని స్కూల్లో చదువుతున్నప్పుడు అంటరానితనం కారణంగా మీరు వేరే కుండల నీళ్ల తాగాలని అన్నప్పుడు ఆ కొండను పగలగొట్టి నిరసన తెలిపారు. ఆ తర్వాత పాఠశాలలో రెండు కుండల విధానాన్ని రద్దు చేశారు. కలకత్తాలోని బనారస్ హిందూ యూనివర్సిటీలో %దీజ% పట్టా పొందారు.దళిత హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచినప్పటికీ దానిని చట్టసభలలో అమలు కోసం ఆయన కృషి వెలకట్టలేనిది. ఆనాడు నెహ్రూ హయాంలో అతి పిన్నవయసులో పార్లమెంటరీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 30 సంవత్సరాలకు పైగా కేంద్రమంత్రిగా ఈ దేశానికి సేవలు అందించారు. 1936-1986 వరకు పార్లమెంటు సభ్యునిగా, 5 దశాబ్దాలుగా కొనసాగారు. ఈ కార్యక్రమంలో %ణ.ఎ్మా.ా% జిల్లా ఉపాధ్యక్షుడు రాచర్ల సురేష్, బత్తుల ప్రదీప్, కొత్తూరు బాబు, పొనగంటి రాజయ్య, బొమ్మేన రాజరత్నం, అరికట్ల సంజీవ్. రాచర్ల భూమయ్య, బొమ్మేన స్వామి, శనిగారపు ప్రవీణ్, కొత్తూరు శంకర్, లింగంపల్లి నర్సయ్య,సుంకే ప్రకాష్, ఆత్మకూరి రాజేష్, తడగొండ అంజయ్య,బొమ్మేన పురుషోత్తం, గుడివందుల లక్ష్మణ్, గుడివందుల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పని చేసిన గొప్ప మానవతావాది జగ్జీవన్ రాం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :** బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు ఎత్తిరి రమేష్ అధ్యక్షతన దళిత నాయకులు ఏ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావ్, నరేందర్ రెడ్డి, కేశవరావులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఆశయాలను కొనసాగిద్దాం అని నినాదం ఇచ్చారు. అలాగే అతిపిన్న వయసులో కేంద్ర క్యాబినెట్లో మంత్రిగా మరియు వివిధ మంత్రిత్వ శాఖలలో సుదీర్ఘకాలం పని చేసి దేశానికి సేవలందించి న నాయకుడు బాబు జగ్జీవన్ రాం అని అన్నారు. అలాగె రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా కూడా ఉన్నారని అన్నారు. ఇలాంటి మహానాయకుని ఆదర్శంగా తీసుకొని అతని ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది అన్నారు.

# ఘనంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ జనంపల్లి పురేందర్ రెడ్డికి సన్మానం చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ చంద్రకాంత్, సంజీవరెడ్డి, కార్పొరేటర్ రోజా దేవి, గొట్టుముక్కల భాస్కరరావు, గొట్టుముక్కుల పాండురంగారావు, గొట్టుముక్కుల దేశాలు, ఆర్ కార్తీక్ రావు, కురుమూర్తి స్వామి, మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్ర రావు జి నర్సింగరావు, డాక్టర్ వంశీ, తాండవ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భగవాన్, శ్రీధర్, సూర్యనారాయణ, సుధాకర్, జి ప్రసాద్, వెంకట్ రాజ్, పురుషోత్తం, కిషోర్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మూర్తి, గ్రానైట్ సూర్యనారాయణ, కిషోర్, నాయకులకు కమిటీ సభ్యులు కాలనీవాసులు మహిళ సోదరీమణులు, మిత్రులకు పత్రిక సోదరు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కుల వివక్షను ఎదుర్కొని సమానత్వం కోసం పనిచేసిన గొప్ప మానవతావాది బాబు జగ్జీవన్

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :** కుల వివక్షను ఎదుర్కొని సమానత్వం కోసం పనిచేసిన గొప్ప మానవతావాది బాబు జగ్జీవన్ అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ నరసాపూర్ క్రాస్ రోడ్ లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం పోరాడిన మహనుభావుడు బాబు జగజీవన్ అని దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియచెప్పే బాధ్యత మనందరికీ ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, ముద్దం నరసింహ యాదవ్, మందాడి శ్రీనివాస్ రావు, నియోజక వర్గం నాయకులు, మహిళలు నాయకులు మరియు దళిత సంఘము సభ్యులు పాల్గొన్నారు.

